M. Reg. No 3152.

17-3-50 శుక్రవారము



జమీన్‌రైతు

సంపుటి 21 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 11



★

18-3-50 నుండి

బెంగుళూరు,
విజయ,
మినర్వ,
ఒ పేరాలలోను;
మైసూరు
ప్రభలోను

3-వ వారం
దిగ్విజయంగా
జరుగుచున్నది

★

రాయలసీమలో
2-వ వారం
రమ్యంగా సాగుతున్నది

★

ఆంధ్ర, సీడెడ్, నైజాంలకు
పూర్ణారిలీస్

మైసూరుకు
తల్లం రిలీస్

★

నెల్లూరు మణిటాకీసులోను,

ఆంధ్రదేశమంతటా విజయ ధ్వంకా
ప్రయోగించుచున్నది

రమ్యమైన 4 వ వారం



ప్రతిభా వారి

శ్రీలక్ష్మమ్మ

కథ...

అంజలీదేవి...జి. వరలక్ష్మి...సూర్యప్రభ...శేషమాంబ...బాలసరస్వతి.
నాగేశ్వరరావు...శివరావు...గాడేపల్లి...ప్రభాకర్...శేతారాం నటించినది.

ప్రొడక్షన్ డైరెక్టర్.... జి. బలరామరామయ్య.

రివిన్యూబోర్డు మెంబరుకు జమీన్ రైతుసంఘ మెమొరాండం



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను

ఆరోగము నిచ్చును.

గుండాల వేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరు యిస్తే వెంటనే చేసి యివ్వబడును.

వెంకటగిరికి రివిన్యూబోర్డు మెంబరు యం. వి. సుబ్రహ్మణ్యంగారు వచ్చినసందర్భంలో నెల్లూరు జిల్లా జమీన్ రైతుసంఘం, వెంకటగిరితాలూకా రైతుకాంగ్రెస్ సంఘమువారు ఒక మెమొరాండమును సమర్పించిరి. అందులోని విషయమును క్లుప్తంగా యీదిగువ యిస్తున్నాము.

ధాన్యం శిస్తుగ్రామాలు

వెంకటగిరిఎస్టేటులో కొన్ని ఎస్టేటుగ్రామాలు, కొన్ని యినాంగ్రామాలు ధాన్యంశిస్తుగ్రామాలై వున్నవి. ఈ గ్రామములలో ధాన్యం శిస్తుచెల్లించడం రైతులకు సాధ్యంకాని భారముగావున్నది. కావున ప్రభుత్వం ప్రప్రథమమున ఆగ్రామాలలో సర్వే సెటిల్మెంటు ప్రారంభించి, పూర్తిచేసి, రొక్కశిస్తులకు మార్పించవలెను.

రేమిషన్ యిప్పించవలెను

1357-58 ఫసలీలలో క్షామంవలన పైర్లు పూర్తిగా ఎండిపోయినవి. కాబట్టి సదరు ఫసలీలకు 1948 జి. ఓ. ప్రకారం పైర్లుపోయిన గ్రామాదులకు పూర్తిరేమిషన్ యిప్పించవలెను. ఎస్టేటువారు బలవంతముగా వసూలుచేసిన మొత్తములు ఏవైనావున్న యెడల వాటిని తిరిగియిప్పించి వేయవలెను.

పుల్లరి వసూలుచేయరాదు

ఈఎస్టేటు గ్రామాలలో కంచలు అనేపేరుతో కంచలు, మందబయళ్లు, చెరువులోతట్లు, ఏర్లు, వాగులు వగైరా ప్రదేశములలోకూడా నిర్బంధంగా పుల్లరి వసూలు చేయుచున్నారు. 7-10-49 తేదీ ఎస్టేటును ప్రభుత్వం స్వాధీనపరచుకోవడంతో, జమీన్ రైతులంతా రైత్వారీ రైతులైవున్నారు. గవర్నమెంటు గ్రామాలలోని రైత్వారీచట్టమే ఎస్టేటు రైతులకు అన్వయించవలసి వున్నది. ఫారెస్టు చట్టంప్రకారం రిజర్వుచేసివుండు ప్రదేశములలోమాత్రం పుల్లరి చెల్లించవలసివున్నది. ఈ ఎస్టేటులోని కంచెలు అని పిలువబడే ప్రదేశములు రిజర్వుచేసి యుండలేదు. పూర్వాచారమనే

ధాన్యం శిస్తును రొక్కశిస్తుగా మార్పించవలెను - 1357-58 ఫసలీలలో పండనిగ్రామాలకు రెమిషన్ యిప్పించ వలెను - రిజర్వు చేయని ప్రదేశములలో పుల్లరి వసూలుచేయరాదు - జలాశయములరిపేర్లు వెంటనే చేయించవలెను- దొంగపట్టాల రద్దుపరచవలెను- ఫారెస్టు ఆక్టు లాభదాయకంగా అమలు జరపాలె.

నెపంతో రైతులవద్ద బలవంతంగా పుల్లరి వసూలు చేయుట పట్టవిరుద్ధం. కాబట్టి, పుల్లరిని రద్దుచేయుచూ, యిదివరకు వసూలుచేసినది తిరిగి యిప్పించవలెను. రైత్వారీ గ్రామాదులలో యీలాటి ప్రదేశములకు ఎటువంటిపన్నును చెల్లించకనే రైతులు పశువులను వుచితంగా మేపుకొంటున్నారన్న విషయం గమనించవలెను.

జలాశయముల రిపేరు

ఈ ఎస్టేటులోని జలాశయములు పూర్తిగా శిథిలావస్థలో వున్నవి. అధికాహారోత్పత్తి దృష్ట్యా ముందు వీటిని మరమ్మత్తు చేయించవలసివున్నది. కావున వెంటనే ఎస్టిమేట్లు తయారుచేయించి, అయాగ్రామ చెరువులు, సరఫరాకాల్వలు, ఏటికాల్వలు ఆగ్రామరైతులకే కంట్రాక్టుకిచ్చినయెడల వారికక్కరగాను, శ్రద్ధగా పనిచేయుదురు. కాన పైవిధంగా జరిపించకోరెదము.

దొంగపట్టాలు

ఈ ఎస్టేటువారు తమ బంధువులు, స్నేహితులు, నౌకర్లు, కొంతమంది రైతులపేరట ప్రభుత్వ భూములు చెల్లింపుకొని గత ఫసలీల తేదీలతో చాల దొంగపట్టాలు యిచ్చివున్నట్లు మాకు రిపోర్టులు వచ్చినవి. అట్టి ప్రదేశములనుండివచ్చే ఆక్షేపణలను విచారించి, ఆదొంగపట్టాలు రద్దుపరపించవలసిందిగా కోరుచున్నాము.

ఫారెస్టుచట్టం

ఈ ఎస్టేటులో ఫారెస్టు ఆక్టు అమలుజరుపబోవుచున్నట్లు తెలుస్తున్నది. ఆ ఆక్టు కొండలు, కోనలు, టేకు, వేప, చందనం చెట్లు వగైరా వృక్షములువుండు ప్రదేశములకుమాత్రం అమలుజరిపి, కట్టె, కంప వగైరాలకు వుపయోగపడే పొలములను అందులోనుండి మినహాయించి, అందు సాగుకు వుపయోగపడుభూములను భూములులేని పేదవారికి సాగుకు యిప్పించవలెను. అట్లుకాని పక్షంలో ప్రభుత్వం నష్టపడడం, ప్రజలలో అలజడి కలిగి ప్రభుత్వంపై అపనాయ ఏర్పడడం సంభవిస్తుంది. కావున చక్కగాఆలోచించి ఫారెస్టు ఆక్టు లాభకరమైన విధముగా అమలు జరిపించవలెను.

సమాధానం

బోర్డుమెంబరు, ఎస్టేటు మేనేజరు యిచ్చిన

కొరకు 11 వ పేజీలో—



తనయలి స్కూలు - కలువాయి టీచర్లసభ - పొదిలిలో స్త్రైల్వే ఔట్ పోస్టు పెట్టవలెనని విజ్ఞప్తి - పొంగూరుకు పోస్టాఫీసు - మారెళ్ల పోస్టల్ కంప్లెయింటు - కృష్ణంరాజుపల్లెవారి ప్రకటన - రేబాల గ్రంథాలయం - శ్రీహరికోటఫిర్కా పునరుద్ధరణసంఘం.

● తనయలి:- స్కూలుకు యిల్లుయిస్తామన్న గ్రామపెద్దల వాగ్దానంపై బోర్డువారు డిసంబరులో స్కూలు స్థాపించారు. బడి బాగుగా జరుగుచున్నది. 29 మంది హరిజన విద్యార్థులు కూడా వున్నారు. ఇంతలో స్కూలుకు యిల్లు యిస్తామన్న ఆపెద్దలే, దీనికి పోటీగా మరొక స్కూలు నడుపుతున్నారు. హరిజనులతోకూడా తమపిల్లలు చదువుకుంటే, పవిత్ర మైలపడిపోతుందనుకొన్నారేమో పాపం! భారత రాజ్యాంగ చట్టాన్ని రచించి, నిన్నా, మొన్న బద్ధులవాచేసిన అఖండమేధావి హరిజనుడని యీ పెద్దలకు తెలియదేమో! మీపిల్లలను పంపకపోతే పోయారుబాబో స్కూలుకు ఇల్లుకట్టించి మమ్మలనైనా చదువుకోనివ్వండి! —హరిజనుడు.

● కలువాయి: అక్కడి తాలూకా బోర్డు వుపాధ్యాయులందరు గత 25 తేదీ సమావేశమై పంచాయతీబోర్డు స్కూలులోని వుపాధ్యాయులను, బోర్డులోవారికి వలెనే జీతం, కరువుభత్యము, సెలవుసౌకర్యము అమలుపర్చవలసిందిగా లోకల్ బోర్డుల యిన్ స్పెక్టరు గారిని కోరుచూ తీర్మానించారు.

యీకోర్కె చాలా సమంజసమైనది. ఒకేప్రభుత్వంలో, ఒకేస్థాయిలో వున్న వుపాధ్యాయుల జీతగత్తులలో కూడా భేదముండడం అన్యాయంగా వుంటుంది. ఈవిషయంలో ప్రభుత్వం సత్వరమే తగుచర్య జరపడమవసరం.

● రాజవోలు: గురుదేవులవారు లేక బడి మూసుకొన్నది. మరొక టీచర్ను ప్రసాదించవలసిందిగా బోర్డు ప్రెసిడెంటు గారికి, యీపేదల ప్రార్థన. —గ్రామస్థుడు.

● యినుకరామన్న: గత 24 తేదీ, తాసిల్దారు హాసింఅలీగారి అధ్యక్షతన వయోజన విద్యా ప్రచారోపన్యాసములు జరిగినవి. బి. వి.

● తుమ్మలబాదు: 5 తేదీ రాత్రి 23 మందిగ వారి గృహాలుపగలురాత్రి అయినవి. కేసులకు యీబాధితుల వాదుకోదమవుసరం.


● అప్పయ్యపాలెం (పొన్నేరి తాలూకా): పేదల యిండ్ల ఆవరణములోని చింతచెట్లను నౌకలు పెద్దమనుష్యులు కొట్టుకపోతున్నారని, అడ్డువారినికూడా హింసిస్తున్నారని, ఒక ఫిర్యాదు. ఇదివరకొక కేసులోకూడా యీ అన్యాయమునకు అన్యాయం చేసినవారిని శిక్షించను ప్రభుత్వమునేడ ఒకటుండని ఆ స్వాములను చెప్పండి.

● పొదిలి:- పొదిలి తాలూకా కేంద్రము. ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రయాణములు,

కొరకు 11 వ పేజీలో—


కామినియానూనె [రిజిష్టర్డు]

శిరోజములకు - మెదడుకు - అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన క్షేమమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును—

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయము ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసును ఆనందము నొందుడు.

సువాసన నొసగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుపక్కలనెల్ల ఘుమఘుమ మనో హరవాసనవెదజల్లును

శ్రేష్ఠమైన, అత్యుత్తమమైన సబ్బులు.

[illegible] - Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2.



కెమెరా: రంగా — సౌండు: సూర్యనారాయణ — ఆర్టు: శర్మ — మ్యూజిక్: బి. నరసింహారావు

కథ: పి. చంగయ్య — పాటలు - మాటలు: సముద్రాల — డ్యాన్సులు: పి. కృష్ణమూర్తి

U. S. A. U. S. A.

All Wave
Dry Battery Radios

★

కరెంటులేని కొరతవద్దు

ముప్పదిపత్తిరాల వేపపరిశ్రమలు సంపాదించిన అమెరికాలోని జనరల్ యిలక్ట్రిక్ వారి

5 వాల్వుల డ్రైబాటరీ రేడియోలు

MODEL 1-B 358
Price Rs 340/- Net.

*

వ్రతి పెద్దకొ 1 సంవత్సరం గ్యారంటీ

*

సాయినాథన్ & కంపెనీ
Sainathan & Co.
Ggents H. M V Radios
ట్రంకురోడ్డు – నెల్లూరు

రామచంద్రపురం డి ము. కోర్టులో

స్మాలుకాజ్ నె. 70/49 – ఇ. సం. 10/50 ము

పుష్ప వెంకట్రాజు ... —వాది.
అల్లుమిల్లి రామన్న ... —ప్రతివాది.

యీ నెంబరు యిచ్చినవారు దాళలో ప్రతివాది తాలూకు కార్యక్రమాలు ఆదివారపుకోర్టు గ్రామంలోని వివరాలు తారీఖుగాకులయిన్లు యిచ్చినవారు పరగులలోపుడి పదవ హైకోర్టువారి దెబ్బరు తే 19-4-50 కి 11 గంటకు వేలము వేయబడును. కావలసినవారు వచ్చి పాడుకోవచ్చును. యితర వివరాలకు కోర్టువారిని కోరుతున. ముద్దాయి తరపు ఆడ్వకేటు.

కనిగిరి డి. ము. కోర్టులో

స్మాలు నె 504 / 49

పత్తా వెంకటసుబ్బయ్య ... —వాది.
యామల వారయ్య ... —ప్రతివాది.

ప్రతివాదికి యిందువల్ల తెలియజేయునదేమనగా: వాది పార్థించినట్లు మొబల్టీ దావా వేసినందుకు కోటీనునిమిత్తం తే 29-3-50 కి వాయిదా వేసియున్నారు. గనుక నీకేమైన ఆక్షేపణలున్నచో పైదల పనిరోజున కోర్టుకు హాజరై తెల్పుకోవలసినది. లేనియెడల విన్న యిక్కువార్టీ చేయబడును.

వి. వెంకటసుబ్బయ్యగుప్త.
వాదిప్లీడరు.

నెల్లూరు సబ్ కోర్టులో

O. P. No. 63 of 49

కేసారెడ్డి వెంకురెడ్డి ... —పిటీషనరు.
కేసారెడ్డి ఆదిలామమ్మ ... —రెస్పాండెంటు

యిందుమూలమున రెస్పాండెంటుకు తెలియ చేయుట యేమనగా: పిటీషనరు మీకుగల వివాహము రద్దుచేయించవలసినట్లు పిటీషను దాఖలు చేసియున్నారు. మీ ఆక్షేపణలు కోర్టులో తే 25-3-50 దివ పేరుకు 10 గంటకు తెల్పుకోవలసినది. లేనియెడల మీ పరోక్షములో తీర్మానం చేయబడును.

యస్. వి. ఆర్. విఠల్ రావు,
పిటీషనర్ అడ్వకేట్.



లోకాభిరామాయణం

— చుట్టూ జరిగేవారం —

రష్యాలో ఎన్నికలు జరుగుతున్నవి. ఈ పంక్తులు అచ్చువడేసరికి ఏకైక పట్టికపక్షకారం అభ్యర్థులంతా సోవియట్ పార్లమెంటుకు ఎన్నుకోబడుతారు.

ఆ ఎన్నికలలో అభ్యర్థులెవరను అని అడుగు వారూ 1302 మంది. ఇందులో ఎన్ని పార్టీలుంటాయి అడగబోతారా? ఏ మాత్రం రహస్యంగా ఇంకా చెప్పడానికి వీలులేదు. ఆదేశంలో వుండేది ఒకే ఒక పార్టీ కమ్యూనిస్టుపార్టీ. ప్రభుత్వాన్ని పడిపించి నది, పడిపించేది ఆపార్టీయే.

అభ్యర్థులను ఆపార్టీయే నియమిస్తుంది. పార్టీలోపలినుంచి అనేకమందిని, వెలుపలినుంచి కొందరిని వీరి, అందర్నీ కలిపి ఒక బ్లాక్ (కట్టు)గా వీరుస్తుంది. ఆ బ్లాక్‌లోని అభ్యర్థులకు ఓటు చేయమని పిందనిప్రజలకు ప్రబోధం జరుగుతుంది. ఇలేరు లకు ఓటు ఎందుకివ్వకూడదో ఆ పక్షాన్ని రాదు రాదు. దేనికందుకు ఓటు వేయవలసిందో ఈ పక్షాన్ని రాదు.

ప్రపంచంలో ఎన్నికలు జరుగుతున్నవి. ఈ పంక్తులు అచ్చువడేసరికి ఏకైక పట్టికపక్షకారం అభ్యర్థులంతా సోవియట్ పార్లమెంటుకు ఎన్నుకోబడుతారు.

ఆ ఎన్నికలలో అభ్యర్థులెవరను అని అడుగువారూ 1302 మంది. ఇందులో ఎన్ని పార్టీలుంటాయి అడగబోతారా? ఏ మాత్రం రహస్యంగా ఇంకా చెప్పడానికి వీలులేదు. ఆదేశంలో వుండేది ఒకే ఒక పార్టీ కమ్యూనిస్టుపార్టీ. ప్రభుత్వాన్ని పడిపించినది, పడిపించేది ఆపార్టీయే.

అభ్యర్థులను ఆపార్టీయే నియమిస్తుంది. పార్టీలోపలినుంచి అనేకమందిని, వెలుపలినుంచి కొందరిని వీరి, అందర్నీ కలిపి ఒక బ్లాక్ (కట్టు)గా వీరుస్తుంది. ఆ బ్లాక్‌లోని అభ్యర్థులకు ఓటు చేయమని పిందనిప్రజలకు ప్రబోధం జరుగుతుంది. ఇలేరులకు ఓటు ఎందుకివ్వకూడదో ఆ పక్షాన్ని రాదు రాదు. దేనికందుకు ఓటు వేయవలసిందో ఈ పక్షాన్ని రాదు.

రష్యాఎన్నికల కథ: మన ఆహార సమస్య: బడ్జెట్టు

చెయ్యజెప్తారు. పాధ్యమైనంత ఎక్కువమంది ప్రజలచేత ఓటింగ్ చేయిస్తారు.

దేశంకోసం అక్కడి ప్రజలు కృషిచేసినట్లే దేశంకోసం వారంతా ఓటు చేయవలసిన అక్కడి పార్టీ ఆశయం; ప్రజలకు నిర్వాప్రబోధం అదే. పార్టీ ఆదేశానుసారం కృషిచేసినట్లే పార్టీఅభ్యర్థు సారం ప్రజలు ఓటు చేయవలెను. ఇది సోవియట్ ప్రజాస్వామిక విధానం. అదేశంలో ఈ పద్ధతి అతి సహజంగా కన్పిస్తుంది.

అపద్ధతిలో యిప్పుడు రెండు దేశాల సభలను ఎన్నుకుంటున్నాము. ఇంటిలో ఒకటి లాష్ట్రి పరిషనిమిటితో నిండివుంటుంది. రెండవది జనాభాకెక్కిన ఎన్నుకోబడిన ప్రతినిధులతో నిండివుంటుంది. రెంటినీకలిపి సుప్రీం సోవియట్ అంటారు. (అమెరికాలోని రెండు శాసనసభలను కలిసి కాంగ్రెస్ అన్నట్లు) రాష్ట్రీ ప్రతినిధుల సభలోకి రాష్ట్రానికి 25 మంది ప్రతినిధులువచ్చి కూర్చుంటారు. జనాభాలెక్కన నిర్వహేసభలోకి మూడులక్షల జనాభాకు ఒక ప్రతినిధి వచ్చి కూర్చుంటారు. రాష్ట్రీయములు మరి యిన్నైతే ప్రాంతానికి అయిదుగురు, పండ్లాలకి ఒకరు వంతున ప్రతినిధులు వస్తారు.

సుప్రీం సోవియట్ పని పంచర్సంలకి రెండు పర్యాయములు ఒక వారంలోలు సమావేశం అవుతుంది. ఈపది పదిటి సమావేశంలో ఒక ప్రెసిడియమును ఎన్నుకుంటారు. ఇది స్థాయి సంఘంవంటిది. ఈ సంఘం అధ్యక్షుడు దేశానికి ప్రెసిడెంటు- (అమెరికా ప్రెసిడెంటు ట్రూమన్ పూర్ణాధికారాలు కల్గివుంటాడు; ట్రూమన్ అధికారాలు వుండవు). ఈసంఘం మంత్రిమండలిని నియామకం చేస్తుంది. అమండలికి ప్రీమియర్ కౌన్సిల్ ఛైర్మన్. ప్రెసిడెన్ మంత్రిమండలికి నియమిస్తూంటారు. అమెరికాలో ప్రెసిడెంటు మంత్రి అధికారాన్ని రష్యా మంత్రిమండలి చర్చలో కలిగివుంటారు.

ఈ ఎన్నికల ప్రచారంలో రష్యనుల పెద్దగా తమ అంతర్జాతీయ సమస్యలను ప్రచారం చేశారు. ఆర్థికరంగంలోని ముఖ్యాంశములు: దేశం శాంతి ప్రియులు; అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు యుద్ధాన్ని కోరుకున్నాయి. కమ్యూనిస్టు పార్టీ ప్రపంచంలో ప్రజల శాంతిని కాపాడుతూ వుంటే మిగతా పార్టీలు యుద్ధాన్ని కోరుకుంటున్నాయి. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి చెప్పడానికి ఎన్నికలు ఒక మంచి అవకాశం.

ప్రపంచంలో అమెరికా లోకాన్ని భయపెడుతున్నది. వ్యాపారానికి విశాలమైన మార్కెటులు, కమ్యూనిజం వుండకూడదనినమ్మకం కమ్యూనిస్టు ప్రపంచంలో ప్రజల జీవనం విలక్షణంగావున్నది. కనివిని ప్రగతిమయంగా వున్నది. అమెరికా ప్రపంచంలో ప్రజలనిధి ప్రజల పెన్నిధియైన సోవియట్ ప్రపంచాన్ని వాశంచేయడానికి అమెరికనులు అటంకాంబాలు చేస్తున్నారు.

రష్యా ఎన్నిక ఇలాంటి ఆలోచనలతో పరిశీలించాలి.

★

జనాభా ఉత్పత్తికి, ప్రజలకు అవసరమైన ఉత్పత్తికి ఎక్కడా లంగరందడంలేదు. పారిస్ పర్ జాలియట్ క్యూరీమాడమ్ లెక్కలప్రకారం ధ్యకారణంకలిగినను

ప్రపంచంలో 220 కోట్లు మేటిప్రపంచ ప్రజాకోటిసంఖ్య. మూడు సెకండ్లకు ఇద్దరువంతున, అనగా గంటకు ఆరవైవేలమందిచొప్పున, ప్రజ పెరిగిపోతున్నది. కొత్తగా ఎంతపాలాన్ని పాగులోకి తెచ్చినా, ఈలెక్కన సరిపోతుందా అని పశ్నించాడు మన పొఫెసర్.

మనదేశంలో ఈనిమయిష్టై విలక్షణమైన పరిణామం కలుగుతున్నది. మనజనాభా లోకంలో ఆరవభాగం. ఇరిసాలుకు 50 లక్షల వంతున పెరుగుతున్నది. మనంపాటుచేసేధాన్యం నిష్పత్తి (Proportion) లనాభాకు పోల్చి చూస్తే, తోటలోపలు లిగిపోతున్నది. అనలేమవధానములో ఇటుకీ, ఈవల్ల, బహాను దేశాలలోకంటే పరం కంటే తెక్కువ వరిధాన్యం పండుతుంది. గోధుమపంటా అలరిమాత్రమే.

ఈపరిస్థితిలో మనంచేయవలసిన పనేమి? అహార విద్యావిశారదులను సదస్సువారు పిలిచి పరిశీలించారు. ప్రపంచ ప్రసిద్ధిగన్న వ్యావసాయిక నిపుణుడు పరీ బాయిడ్ ఆర్ వచ్చాడు. రష్యాలో పెద్దపెద్దమంత్రులు చేసిన బాల్ట్ బోర్డ్ మహాశయుని వాఖ్యానంకూడా వినాము. దేశంలోని పంపదను, శక్తిమక్తిసరిపి పనులుచేసుకొంటే భారతదేశానికి కొదువఏమిటి? అన్నాడాయన. అమాట నిజమే.

కాని అందరంగలిసి ఇంతకన్న ఉత్సాహంగా పనిచేసినప్పటికీ, కొంతకాలానికిగాని ఫలితాలు రావు.

ఈలోగా జనాభా కంట్రోల్ అవసరం అని మని ప్రధానమంత్రికేపిం హెచ్చరికను మనం వినంలో వుంచుకోవలెను. ఆహారం విస్తారంగా వున్నా, అడవనిగా పిల్లలను పుట్టించడం ఏమంతి మంచిపనికాదు.

సర్వప్రపంచంలో పరిమితుల కుటుంబం చాలాముఖ్యం. మనదేశమున్న రెండు యుద్ధాలు రాకపోతే, కనుచవరంలో క్రమవిధానం వీర్పడి వుండేది. ప్రపంచంలోని ధోరణి కుటుంబమిమ పరిమితం చేయవలసిన మార్గాన్ని అనుసరించింది.

కాహూర్చిటుటి ఫ్రెంటిఫిక్ సోవియట్టులేరుల్లో

—రేపటి 5 వ పేజీలో

విజయవాడ విశేషాలు

రంగాగారిని రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష స్థానంనుండి దింపడానికి ప్రయత్నం

గత పర్యాయం నాటిన విత్తనాలు పరిగా మొలకలు ఎత్తేయి. తెకోపాటి, కొన్ని నిజల్లి, గొప్పలు త్రవ్వి, మొక్కలు త్రెళ్లి తమ్ముకు కట్లు చేయడమే ఈసారి అఖిల భారత కాంగ్రెసు కారదర్శి శ్రీ కళా వెంకటరావుగారి ఆంధ్రదేశ సంచార కార్యక్రమంగా వుంటుంది.

ఏదో విధంగానైనా రంగా గారిని రాష్ట్రి కాంగ్రెసు అధ్యక్షస్థానంనుండి దింపటానికి. అందుకోసం అవసరమైన ముందు జాగ్రత్తలు పడడానికి సంపాను రోజుల పదుముంలో శ్రీ కళా వారు ఆంధ్రదేశం వచ్చారు. ఆ చివరినుండి యీ చివరి వరకు అందరు స్నేహితులను కలుసుకొని "వర్గ సంఘంలో విష్యవృగంచ" అని రహస్యం చెప్పి వెళ్ళిపోయారు. ఆ "లోని రహస్యం" తెలిసిన కారణంచేతనే ఆంధ్రదేశంలో మిగతా దేశంలో కంటె ప్రాథమిక సభ్యత్వంలో చేరడమయితే నేమి, క్వాలిఫయిడ్ సభ్యత్వంలో ఎఫెక్టివ్ సభ్యత్వంలో చేర్పించడమయితే నేమి అగ్రస్థానం వహించింది.

ఔరా, ఆంధ్రులంత కాంగ్రెసు భక్తులు అనుకున్నారు. ఆ సభ్యత్వాల సంఖ్యలుచూచి.

కాని కాంగ్రెసు కార్యవర్గం క్వాలిఫయిడ్, ఎఫెక్టివ్ సభ్యత్వాల సంఖ్యచూచి, యిదంతా "బోగస్" అని తీర్పు చెప్పేవరకు ఆంధ్ర కాంగ్రెసువాదులలో గల పవిత్రత బయటపడింది.

ఇంతగా "కాంగ్రెసు భక్తి" ఆంధ్రులలో పొర్లిపొంగడానికి కారణభూతులు శ్రీ కళా, నేటి మంత్రివర్గ కాంగ్రెసుమువా అని చెప్పాలి. ఉన్నదున్నట్టు చెప్పకోవాలికదండీ!

అయితే చెల్లనివి చెల్లలేదుగాని, ప్రాథమిక సభ్యత్వమయినా తుపాను పాటుతో శ్రీ కళా వారు తమ అనుచరులకు గడువుయిచ్చిన కాలంలోనే ఒకటికి రెండు రెట్లుగా పెరిగిందన్నారు, ఒక బాధ్యత కలిగిన కాంగ్రెసువాది. నిజమే కావచ్చు. తప్పేంవుంది, అట్లా పెంచడానికేగా గడువుయిచ్చిందికూడా.

ఆ నాడు నాటిన బీజాలు ఈ నాటికి మొలకలు ఎత్తేయి. వాటిని జాగ్రత్తగా పోషించు కుంటూ, పెంచి పెద్దవాటిని చేయాలికదా. అందుకోసం ఈసంచారం సాగించారేమో,

కుమారుగా అన్నిజిల్లాలలోగల సహచరులను కలుసుకొన్నారు. ఓహోఅంటే ఓహో అనుకున్నారు. మరి మీవంతెన్ని మావంతెన్ని అనిప్రతి జిల్లాను రాష్ట్ర కాంగ్రెసుస్థానాలు వంతులువేశారు. మంత్రులసహాయ, సహకారాలు మీకు అందరకు వుంటాయని హెచ్చరించారు. పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షపదవి పోటీలకు ముందు అధికశాఖామాత్యులు శ్రీ గోపాలరెడ్డిగారు పర్యటించి, ఎన్నికలు "సక్రమంగా" జరగడానికి తోడ్పడిన విషయం జ్ఞాపకంచేసారు.

పశ్చిమగోదావరిజిల్లా వ్యవహారాలు, గుడివాడ మ్యునిసిపల్ కార్యకలాపాలు, తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యవర్గం కలతలు, గుంటూరు జిల్లా కాంగ్రెసు ఎన్నికలు మొదలయిన వాటిలో అఖిలభారత కాంగ్రెసు ఏవిధంగా క్రిమశిక్షణను పెలకోల్పి న్యాయాన్ని కలుగచేస్తోందో తెలియ చేశారటకూడా.

అసలు పీటున్నిటిని ఆయన ఏకరువు పెట్టనే అక్కరలేదు ఆయన నిమిత్తమాత్రంగా నిలబడితే పంపర్కండానికి వచ్చే "భక్తుల" కు యీవిషయాలన్నీ అవగాహన అయిపోతాయంటారు ఒక కాంగ్రెసువాది. నిజం నందికేశ్వరుని పరిమధులంతా ఎందుకుమరి?

ఇవన్నీ "ట" లు మాత్రమే ననుకున్నా. రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయాల్లో కాంగ్రెసు మంత్రులతో దర్బాలు జరుపుతున్న ప్రుడు మాత్రం శ్రీ కళా వారే అసలు యీవిషయాన్ని స్పష్టం చేశారట, వారున్న శక్తినంతా రాష్ట్ర కాంగ్రెసు అధికారాన్ని కూలదోయడానికి వినియోగించినా, మీరు జిల్లా కాంగ్రెసు సంఘాలను చేయటం లేదా అని ప్రశ్నించారట.

అందుకోసం ఏమాత్రం సంశయాన్ములయిన పొరపాటులున్నా, శ్రీ కళా ఉపాయంతో నివృత్తి యులు కావాల్సిందే.

అయితే యిప్పుడు కార్యక్రమంఏమిటి?

రాష్ట్రికాంగ్రెసు అధ్యక్షపదవినుండి రంగాగారిని దింపడానికి యిదివరకు సన్నాహాలలో గుంటూరుజిల్లా కాంగ్రెసుసంఘం యాజమాన్యన అసలు రంగాగారెన్నడూ-అధ్యక్షపదవికేమిటి తర్వాతకూడా-కాంగ్రెసువాది కానేకాదని నిరూపణకోసం ఒక పుస్తకం అచ్చువేశారు. రంగాగారు మినహాయించి అందరు కార్యకర్గసభ్యులకు, డాక్టరు పట్టాభికి, సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూలకు పంపారు. కాని-స్వయంగా నిజ దింపుకువచ్చారు. అందులోనే కాంగ్రెస్ దబ్బుతో కిసాన్ కాంగ్రెసును బలపరుస్తున్నారని, కాంగ్రెసును కిసాన్ మయం చేసేస్తున్నారని ఆరోపణలు చేసారు.

పశ్చిమగోదావరి వ్యవహారాల్లో, గుంటూరు, తూర్పుకృష్ణాజిల్లా వ్యవహారాల్లో రాష్ట్రి కాంగ్రెస్ పాక్షికధోరణి వహించారని రుజువులతోసహా పంపిన నివేదికలు.

ఇకముందు కార్యక్రమం ఏమిటిఅంటే అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గంచే నియమించబడిన ఉపసంఘం వారికి రాష్ట్రికాంగ్రెసు ఘోరాతిఘోరాలు చేస్తున్నదని ఫిర్యాదుచేసి, వారిని నమ్మించడం.

అక్రమించిన విశ్వాసంద్వారా వారిలో రాష్ట్రి కాంగ్రెసు ఎన్నికలు ప్రస్తుతంవున్న కార్యవర్గం చేతుల్లోవుంటే సరిగా జరగవని నిశ్చయిస్తారు.

అపైన అఖిలభారత కాంగ్రెసుచేత ఒక ప్రతినిధిని పంపించి, ఎన్నికలు జరిపించేట్టుచేస్తారు.

ఇదీ కార్యక్రమం.

ఇందుకోసం శ్రీ కళావారు మంగళవారం ఎక్స్ప్రెస్‌లో ఢిల్లీ వెళ్ళతే. బుధవారంనాడు మంత్రివర్గంమువా అనేక జిల్లాలనుండి బయల్దేరి వెళ్ళారు.

వచ్చేశనివారం-అంటే మార్చి 18 న-ఢిల్లీలో ఉపసంఘంముందు రాష్ట్రి కాంగ్రెసుపై చేసిన ఫిర్యాదులు విచారణ జరుపుతారని, ఆనాటికి హాజరు కావలసిందని సంయుక్త కార్యదర్శి- శ్రీ శంకరరావుదేవుగారు ఫిర్యాదీలందరకు ఆహ్వానాలు పంపారు.

అందరూ బయల్దేరి వెళ్ళారు.

రాష్ట్రి కాంగ్రెసునుండికూడా కొందరు ప్రతినిధులు, కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు పట్టాభి, శ్రీ కళావారు రాష్ట్రి వ్యవహారాల్లో ఎలా కలుగచేసుకొని, క్రమశిక్షణ ధిక్కారాన్ని ప్రోత్సహిస్తున్నారో తెలియచేయగలరని తెలుస్తోంది.

చాలాజిల్లాలలో గ్రామ పంచాయితీల నిర్మాణ వర్గాల నిర్ణయం జరిగిపోయింది. ఈవారం అంతానికి మిగిలినవికూడా జరిగిపోతాయి. గ్రామ పంచాయితీలు మామూలు ఏప్రిలు 15 లోగా పూర్తికావడం, రాష్ట్రికాంగ్రెసు ఎన్నికల సంరంభం ప్రారంభంకావడం జరగవచ్చు యిప్పటి అంచనాప్రకారం.

అయితే యింతేనా శ్రీ కళావారి రాష్ట్రి కాంగ్రెసువారు కాదని ఎన్నికలకోసం ప్రత్యేకంగా ఏర్పాటైన నియమించదగనే పర్యటనోద్దేశాలు వారికేనా అనేదే ప్రశ్న మిగిలేవుంది.

వచ్చేవారానికి యీప్రశ్నకు సమాధానం లభ్యం కాగలదని వాఅశ.

—"కోహినూర్"

లోకాభిరామాయణం

(4— పేజి కొరవ)

ప్రపంచంఅంతా నిరాటంకంగా వుండేవుంటే, సామ్రాజ్యవాద్యాలు నిషేధించటంతో పాటుగా పరిమితిగల కుటుంబములను శాసించేవారే. కాని కథ అడ్డం తిరిగింది. హిట్లరుకు, స్టాలిన్లకూ, సామ్రాజ్య వాదులకూ శిశుజననం ఎక్కువగా కావలసివచ్చింది. మంచి బిడ్డలను ఎక్కువగా పుట్టించడానికీ, వారిని పెంచి పెద్దచేసి ఫిరంగులకు మేతగా నిర్దాక్షిణ్యంగా వేయడానికీ సైన్యం ఉపకరించింది.

★

కేంద్ర, రాష్ట్రి బడ్జెటులను ప్రవేశపెట్టినవారు తమ ప్రాతిపదికలను సమర్థించుకున్నారు. విమర్శకులు వ్యాఖ్యానించారు, ఖండించారు.

సన్నటితే, ఇప్పట్లో కేంద్రంగానీ, రాష్ట్రంగానీ బడ్జెట్ ద్వారా ప్రజలకు సేవ చేయలేవు. వచ్చేఆదాయాలు తగ్గినవి. ఖర్చు లెక్కువయినవి.

అందరంకలిసి కృషిచేసుకుంటూ, పూరూరా పనులుచేసుకుని, సంపత్తిని పెంచుకుని అవసరములు తీర్చుకునేందుకు ప్రయత్నించేవే బడ్జెటులు కావలెను.

మన సామాజికదృష్టిలో మార్పు అవసరం. అప్పుడే సరియైన బడ్జెట్లు ఏర్పడగలవు.

తెనాలి డి॥ ము॥ కోర్టులో

S. C. 166 of 46 E. P. 250 of 49

గడ్డటి యేసేపు ... —వాది.
మద్దాల యేసేపు ... —ప్రతివాది.

యీ నెంబరులో యీ క్రింది సెడ్యూలుదాఖలా ఆస్తి 24-4-50 తే ది వేలం వేయబడును.

గుంటూరు జి॥ తెనాలి సబు డి॥ రిజి॥ లా తాలూకా తెనాలిపిరాను అయితానగరపాలెం గ్రామములో ప్రతివాదితాలూకు జప్తిలోయు వేలం కావలసిన స్థిరాస్థివరం: (1) పాత 11-వనార్డు 6-వర్డాను డి॥ 625 కు ఈ 0-3 ట్లకు హద్దులు: [తూ] పాంగా మాణిక్యము [ద] డి॥ నం 632/3 భూమి [ప] పేటేటి యేసుదానుపర్గొం [ఉ] ... యీ హద్దులమధ్యస్థమైన ఈ 0—3 ట్లు విశేష స్థలము. ఇందులోని రాతిగోడల భూగాయిల్లు.

సర్కారుపాటు రు 400-0-0. వేలంవాయిదా తే 24-4-50 ది. ఘోషించుట తే 1-5-50 ది.

—వర్లమూడి కోటయ్యచౌదరి.
వాదిఅడ్వకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

S. C. No. 5 of 50

రత్నా లక్ష్మమ్మకు మనవుస్థితిలంతేత పిచ్చిగా యున్నందున Next friend తమ్ముడు చిన్న వ్యయ్యాలసైరా ... —వాది.
రత్నా పెదనారాయణ [ఫరార్] నారాయణ (పాకీక-గుడిపాడు-కనిగిరి తా॥) —ప్రతివాది.

ఈ నంబరున వాది పిడితాగితం దస్తావేజు తాలూకున్న, చేతులు బాకున్న 135-11-0 లకు పైపై దావాచేయుగా నోటీసు నిమిత్తము తే 28—3—50 కిపై వాయిదా వేసియున్నారు. వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను.

పి. పురుషోత్తంరావు.
వాదివకీలు.

తెలుగు వత్సరాదికి

మా అందరికీ
మా అభివందనములు

❋

అన్ని రకాల
వివిధ మిల్లు గుడ్డలు
విరివిగా దిగుమతి ఐనవి

❋

మా మిత్రులు
అభిమానులు
అందరూ
నూతన సంవత్సరమున కంటికినచ్చిన
కానుక లందుకోండి.

ఎలిగెంటు స్టోర్సు
(బిన్నీ - మెట్టూరు డీలర్సు)
నెల్లూరు

పేరేమి?

మా రెడ్డిగారు త్వరలో గొప్ప, మంచి, భోజనహోటలు ప్రారంభించబోతున్నారు.

హోటలు పేరేమి?

హోటల్లో రుచులజాడ?

వచ్చి చూడండి

తనివిదీర భోంచేయండి.

ఇట్లు,

మీ కోమలవిలాస్ కాఫీక్లబ్.

కావలి సి॥ ము॥ కోర్టులో

నెల్లూరు జిల్లా ఇ. 649 / 1946

కేసరి గురుమూర్తి శ్రీ —వాది.

గొట్టిముక్కల పాంటకవమ్మ వగైరా —ప్రతివాదులు.

యీ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తాలూకు స్థిరాస్థి తే 21–4–50 దిన బహిరంగ మైన వేలం వేయబడును.

— షెడ్యూలు —

(1) నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా కావలి సబురిజిస్ట్రారులో చేరిన కొత్తపాలెంలో గ్రామం, దరిబంధం కొత్తచెర్వుపాలెంల మాగాణి ప్రతివాదులకు హక్కు అనుభవంగల భూమికి హద్దులు: [తూ] కాలవ [ద] డొంక [ప] దాకా వెంకటసుబ్బారెడ్డిభూమి [ఉ] పలకోలు చిన్నవాడిభూమి. యీహద్దులలోని దొడ్ల వారుల కోదండరామిరెడ్డి గొంప్రతిను పేరుగల యు 1–50 సెంట్లులో సమిష్టిన సగం యు 0–90 ట్లు. (2) డిటో చెర్వుపాలెంల కాల్వ తూర్పుప్రదేశం అను పేరుగలభూమికి హద్దులు: [తూ] దాడి అచ్చమ్మభూమి [ద] దొడ్లవారి వెంకారెడ్డి భూమి కొంతవరకు – వేలమూరు మాలకొండారెడ్డి భూమి కొంతవరకు [ప] కాలవ [ఉ] నేకు మీరాసాహెబు భూమి. యీ హద్దులలోని యు 3–50 ట్లు భూమిలో సమిష్టిన సగం యు 1–75 ట్లు. (3) డిటో గ్రామంలో సోమవర ప్పాడు చెర్వుపాలెంల నందవ్యాసమాన్యం అనే ప్రదేశమునకు హద్దులు: [తూ] కాల్వ [ద] కేసరి చంద్రమౌళిభూమి [ప] కాల్వ [ఉ] కేసరి సుబ్బ లక్ష్మమ్మ – గొట్టిముక్కల లక్ష్మమ్మ కీర్త్యపుభూమి. యీ హద్దులలోని సుమారు యు 1–30 ట్లు కుల్లు యు 3–95 ట్లు ప్రతివాదులు వేలమూరు కొండా రెడ్డికి తే 16–8–37 దిన వుంచిన ఆయుపత్రం తాలూకు కావలి O. S 26 of 48 ను డిక్రి తాలూకు మొత్తం రు 2500–0–0 లకు లోబడి సర్కారుపాటరు 1750–0–0 లు.

—బి. కె. సుబ్బయ్య – వాదివకీలు.

పెద్దాపురం డి. ము. కోర్టులో

O. S. 302 of 39 A. S. 25 of 48

E. P. No. 333 of 49

కలగ శెట్టి వెంకటాద్రి (మైనరు అయినందున గార్డియన్ బోడెం అయ్యన్న పాలెం–సింగంపల్లి) —వాది.

ద్వారంపూడి సుబ్బారెడ్డి వగైరాలు —6, 19, 20, 22, 25, 26, 27 ప్రతివాదులు.

యీదిగువ వివరించబడిన వారి తాలూకు జప్తు అయిన స్థిరాస్థి సదరు కోర్టువారిచేత 18–4–50 దిన వుదయం 10 గం॥కు వేలంవేయబడును.

ఆస్తివివరం:–తూర్పుగోదావరి డి॥ కిర్లంపూడి సబు డి॥ సింగంపల్లి గ్రామముతాలూకు రీ సర్వే 250 ను పెద్దసర్వే 57/2 ను యు 10–81 సెంటు కొరాయితివర్ర–భూమిలో పడమరవైపు యు 3–92 లు భూమి – ఫలవృక్షములువగైరాలు వగైరా, తదితరాలు. సర్కారుపాటు రు 1,742–0–0 లు. మొత్తం యు 10–81 ట్లుకు రు 6–1–0 లు.

—కలగశెట్టి వెంకటాద్రి శ్రీ,

, 19, 20, 22, 25, 26, 27 ప్రతివాదుల వకీలు.

పెండ్లికట్నములు రు 30

నవాబుపేట శ్రీ మందూరు కన్నయ్యశెట్టి గారు. తన కుమార్తె శ్యామలమ్మను పోటుకూరి వంకెరయ్యశెట్టి (బి. కాం. క్లాసు) గారికిచ్చి నిన్న 8 తేది తన యింట వివాహము జరిపిన సమయమున జమీన్ రైతుకు రు 25 లు కట్నమిచ్చినందులకు

* * *

శ్రీ కాకర్ల వెంకటసుబ్బయ్యగారు తమ అభిమాన పుత్రిక అనసూయమ్మను తంబావూరు సూర్యనారాయణగారి కిచ్చి 5 తేది తన యింట జరిపిన వివాహ సమయమున జమీన్ రైతుకు రు 5 లు కట్నమిచ్చినందుకు కృతజ్ఞులము.

వధూవరులకు మా శుభాశీర్వాదములు.

—పత్రికాధిపతి.

జమీన్ రైతు

విరోధి ఫాల్గుణ బహుళ చతుర్థి

17–3–50 శుక్రవారము

అపహాస్యకరం

హైదరాబాదు రజాకార్ మాజీ ప్రధాని మీర్ లాయకాలీ, స్వగృహనిర్బంధం నుండి, మన పోలీసు కళ్లుగప్పి, తప్పించుకొని కరాచీ చేరుకొన్నాడు.

మన కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సర్దార్ పటేల్‌కు యింతకంటే అప్రతిష్ట, అవమానకరమైన విషయం మరొకటుంటుందా? వారి ప్రభుత్వంపైన అభిమానంగల ప్రతి భారతీయుడు, యీ సంఘటన విని తలవంచుకొంటున్నాడు.

లాయకాలీ 3 తేది తప్పించుకొని, 4 తేది బొంబాయి చేరి 5 వ తేది తన సంసారమును బొంబాయి చేర్చుకొని, వారిని ఓడలో కరాచీకి పంపి, తాను విమానంలో కరాచీకి ఎగిరిపొయ్యాడు. బహుశా ఆయన కరాచీ చేరుకొన్న తర్వాత, లాయకాలీ యింటిలో లేడని కాపలా పోలీసు కనుగొన్నట్లుంది.

ఈ ఒక్క విషయం చాలదా మన పోలీసు ఎంత దుర్బలమైనది, ఎంత బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నది రుజువు చేయుటకు? లాయకాలీని, అతని మంత్రివర్గ సభ్యులను నిర్బంధించి 18 మాసాలు గడచింది. ఈ పదునెనిమిది మాసాలుగా వారిపైన నేరారోపణ చేయుటకు మన యిండియాగవర్నమెంటుకు తీరుబడి కాలేదు. అసలు వీరికి స్వగృహ నిర్బంధ ప్రమాణ్యపు గౌరవం చూపవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇండియాలో స్థిరంగా పాకిస్థాను ఏజంటుగా హైదరాబాదు వ్యవహారంనుటకు పాటుపడిన కృషి చేసినవారినా? హైదరాబాద్ యిండియన్ యూనియన్లో చేరాలన్న నేరానికి సంస్థాన కాంగ్రెసు నాయకులను, ఎవ్వరికీ తెలియని మారుమూల ప్రదేశంలో నిర్బంధించినందుకా? లేక అమాయక ప్రజానీకాన్ని రజాకార్ కత్తులకు ఆహుతి యిచ్చినందుకా? ఆ గౌరవం వీటికి ప్రతి ఫలంగా, కృతజ్ఞతగా కాకుంటే, రజాకార్ నాయకుడు కాశిం రజ్వీని నిర్బంధించినట్లు ఎందుకు నిర్బంధించలేదు? రజ్వీ కంటే, లాయకాలీ ఎందులో తక్కువ? కాని రిస్తే ప్రభుత్వ జైళ్లలోనే మంచి సౌకర్యాలు కల్పించవచ్చును కదా? వీటికి యిండియా ప్రభుత్వం ఏమి జవాబు చెప్పుకొంటుంది? పోనీ యింటిలోనే నిర్బంధించామనుకొంటాం. ఇంటికి పహరాగా పోలీసును పెట్టినప్పుడు, పహరావారు, హైదీలో పలవున్నా డాలేదా అని స్వతంత్రంగా చూచుకొనుటకు అధికారంలేదా? భార్యాస్త్రీలు వచ్చిపోతుంటే వారెవరైంది. అసలు పురుషులా, స్త్రీలా, ఎందుకొచ్చి పొయ్యేది. విచారించుటకు అధికారంలేదా? లాయకాలీ పిల్లలు స్కూలుకు పోయివస్తుంటే వారినిగాని వారి పుస్తకాలనుగాని పరీక్షించుటకు అధికారంలేదా? ఇవన్నీ లేకపోబట్టే, ఎంత కుట్రయినా జరుగుటకు వీలుకలిగి, లాయకాలీ తప్పుదేశం చేరుటకు అవకాశం చిక్కింది.

ఈ సంఘటన జరుగుటకు ఒక ముఖ్య కారణం సంస్థానంలోని కల్లోల పరిస్థితే. పోలీసు చర్య జరిగి సంస్థానం భారత ప్రభుత్వ ఆధిపత్యం క్రిందకు వచ్చిందనేగాని, సంస్థాన పరిపాలనలో ఏమాత్రం మార్పురాలేదు. ఏ కొందరు పెద్ద అధికారులలో తప్ప, మిగత వర్గమంతా రజాకార్ బృందమే! పోలీసు చర్య జరిగియింత కాలమైనా, నేటికీ సంస్థానంలో ప్రజాప్రభుత్వమేర్పడలేదు. సంస్థాన కాంగ్రెసు చీలికలతో, సంస్థాన కాంగ్రెసుకు ప్రభుత్వ విధానానికి సరిపడకున్నందున వారి సహకారం, సానుభూతి నేటి హైదరాబాదు ప్రభుత్వానికి లభించడంలేదు. ఇదే నేటి హైదరాబాద్ అయోమయస్థితికి చాలా వరకు హేతువగుచున్నది. ఈ పరిస్థితులను యిండియా ప్రభుత్వం ఎంత తొందరగా సరిచేస్తే అంత మంచిది.

మీర్ లాయకలీ, రజ్వీ, కడకు నిజాం నవాబును కూడా పాకిస్థానుకు తరలించుకొని పోవడానికి పాకిస్థాను చాలా రోజులుగా కుట్ర పన్నుతున్నదనే వార్తకూడా ఒకటొచ్చింది. ఆ కుట్ర అప్పుడు విఫలమై, లాయకాలీ తప్పించుకొని పోవడంతో యిప్పుడు సఫలమైనదని మన మూహించుకోవలసి వుంది. ఇలాటి కుట్రవున్నదని మొన్న బొంబాయిలో అరెస్టయిన పాకిస్థాను గూఢచారివల్ల స్పష్టమైంది.

మన పోలీసు శక్తిహీనమువడం ఎంత అపాయకమైందీ యీసంఘటన నిజావుచేస్తున్నది. లాయకాలీ కరాచీలో లేడా యిక్కడేమే నిజమైతే, యిండియాప్రభుత్వం, కరాచీ నీతిమాలినతనాన్ని గూర్చి, కామన్వెల్తుకు ఘట్టిగా నిరసనను తెలియజెయ్యాలి. ఈ విషయంలో కామన్వెల్తు నిష్ప్రయోజనమైతే, మనమందులో వుండడం నిరర్థకమనే మన నాయకులు తెల్సుకోవలసి వుంటుంది.

ఇండియా ప్రభుత్వం యిప్పటినుంచే హైదరాబాద్ విషయం శ్రద్ధవహించి, సంస్థాన పరిపాలనను ప్రజాప్రతినిధుల చేతికప్పగించి, పరిపాలనా యంత్రాన్నంతా సంస్కరించవలసి వుంది. ఇదివరకేయింతనే జరగకుంటే సంస్థానం మరి అరాచకంపాలు కాగలదని భారత ప్రభుత్వానికి మా హెచ్చరిక.

హైదరాబాద్ వృత్తాంతం

★ లాయకాలీ పరారి

★ స్వామీజీ రాజీనామా

రజాకార్ ప్రధానమంత్రి మాయమయ్యే సరికి లోకమంతా హైదరాబాద్ సింగంలోకి ఇదేమి చిత్రం ! ఏమిటీ మాజిక్ !

పోలీసు చర్య అనంతరం హైదరాబాదులో కొనసాగిన పరిపాలనా విధానమును నిశితముగా పరిశీలించినవారికి మీర్ లాయక్ అలీ అంతర్ధానం ఎంతమాత్రం ఆశ్చర్యం కలిగించదు.

ఈ సంస్థానం అన్ని విధాలా అధోగతి పాలైనది. రజాకార్ల హయాంలో రాక్షస కృత్యాలు; అంతకుముందు కనివిని ఎరుగని గులామీ. పోలీసుచర్య అనంతరం హాయిగా వుందామనుకొనే జనానికి గ్రామాలలో కమ్యూనిస్టు చర్యలు క్షోభను కలిగించినవి. వారిని వెంటాడే మిలిటరీవారూ కొంత భయోత్పాతం కలిగించడానికి కారణమైనారు. ఇక ఉద్యోగబృందం పల్లెలలో, పట్నవాసాలలో లంచగొండితనంతో అవినీతితో ప్రజలను అనేకవిధాల హింసించారు. ఆదేసమయంలో, ప్రజా వాణిగా నిలిచి ఇంతవరకు ఉద్యమాన్ని నడిపించిన స్టేట్ కాంగ్రెస్ చీలికలై చేతకానిదైపోయింది. ప్రజలకు దారి, తెన్నూ చూపే శక్తి లేకపోయింది. ఉద్యోగిబృందానికి అడుపాజ్ఞలను శాసించే శక్తి లేకపోయింది. ఈసమయంలోనే కాంగ్రెస్ హైకమాండ్ పక్షపాత దృష్టికారణంగా స్టేట్ కాంగ్రెస్ గొడవలు మరింత క్లిష్టమై, స్వామీజీ సన్యాససంకటమూ పరిస్థితివచ్చింది.

ఈసమయం అంతటిలోనూ లంచగొండితనం, అవినీతి ఉద్యోగబృందంలో హెచ్చుమీరినవి. దాని పరిణామ మీర్ లాయక్ అలీ పలాయనం. ముస్లిం ఉద్యోగులకు క్రొత్త ప్రభుత్వంపట్ల భయమే గాని భక్తి లేకపోవడం, ఇతర ఉద్యోగులకు డ్యూటీమీదకంటే ఫలానా దానిపై శ్రద్ధ ఎక్కువ కావడం జరిగింది.

లేకుంటే, యు. పి. పోలీసు దళాన్ని లాయక్ అలీ ఇంట్లో కాపలా వుంచితే, అతడు పారిపోవడమా ?

ఈ పాపాల కంతా హైదరాబాదులో యు. పి. నుంచి వచ్చిన పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ బి. బి. యస్. జెట్లీ అనడం అన్యాయము. కమ్యూనిస్టుచర్యలను అరికట్టడానికి ఆయన సమర్థుడు కాడని ఫిర్యాదు వెళ్లిందట. భూమంత్రింపెట్టి ఎవరూ ఆ చర్యలను మాయం చేయలేదు. యూనియన్ నుంచి వచ్చిన పెద్ద ఉద్యోగులలో హుందాగలవాడు, గొప్ప బుద్ధి గలవాడు వివేకి అయిన మనిషి జెట్లీ. ఆయన్ను కూడా తరిమితే, స్వేచ్ఛాచారులకు స్వరాజ్యమే రాగలదు. జెట్లీ కంటె సమర్థుడు ఆయన స్థానంలో రాకపోతే.

★

స్టేట్ కాంగ్రెస్ పదవులన్నిటికి శ్రీ రామానందతీర్థస్వామీజీ రాజీనామా ఇస్తాడని ఎవరూ అనుకోలేదు. ఆయనకు ఆ సంస్థపట్ల విముఖభావం కల్గిందని కొంత కాలమునుంచీ ఎరుగుదుము. కాని ఇంత తొందరలో స్వామీజీ సంస్థలో బాధ్యతగల పదవులన్నింటిలోనుంచీ తొలగిపోతాడని ఎవరం భావించలేదు. సాధారణ సభ్యుడుగామాత్రం ఆ సంస్థలో నామకహా స్వామీజీ ఇప్పటికీ వున్నప్పటికీ, మరాఠ్వాడాలో లేని శిష్యులు [ముఖ్యులు] ఏర్పరచే ప్రోగ్రెసివ్ పార్టీ వారికి ఆయన సహాయం చేస్తాడని అనుకుంటున్నారు.

శిస్తు తగ్గుదలచట్టం

ఒకటి 2 అణాలు పోష్టేజి 9 పైసలు.

జమీన్ రైతు మేనేజరుకు వ్రాయండి.

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

ఆత్మకూరు కాల్పులు

కలెక్టరు, డి. యస్. పి. యిద్దరూపోయి విచారించి, తిరిగా 27 తేది వస్తామని చెప్పివచ్చారట. ఏ. డి. యస్. పి., సర్కిల్ యిన్‌స్పెక్టర్లు అప్పటినుంచి అక్కడే విచారిస్తున్నారట. పరారీ అయివుండిన డ్రామా కంట్రాక్టరు హనీఫ్ 11 తేది ఆత్మకూరులో ప్రత్యక్షమయ్యాడని, అతను, మరి వద్ద పూచీతీసుకొని పోలీస్ అతన్ని వదలిందని తెలుస్తున్నది. సబ్‌యిన్‌స్పెక్టరు నరసింహారావు ఏ. డి. ఎస్. పి.కి ఒక స్టేటుమెంటు యిచ్చాడని అందులో యీ దుస్సంఘటన వివరాలు తెలుపుల ద్వారా అందరకు తెలియజేసిన తాలూకా కాంగ్రెసు కార్యదర్శి చిన్ని వెంకటసుబ్బయ్య కమ్యూనిస్టని వుదహరించాడని తెలుస్తున్నది. ఏ. డి. యస్. పి. చిన్ని వెంకటసుబ్బయ్యను పిలిచి విచారించి, అతను కమ్యూనిస్టుయినట్లు సబ్‌యిన్‌స్పెక్టరు స్టేట్ మెంటు యిచ్చాడని, అది రుజువైతే, అరెస్టుచేయవలసివస్తుందని హెచ్చరించినట్లుగూడా తెలుస్తున్నది. హాలు తగులబెట్టినది ప్రజలేనని రుజువు పరచుటకుగూడా కంట్రాక్టరు, పోలీస్ పూర్తిగా ప్రయత్నిస్తున్నారని గూడా ఒకవార్త.

డ్రామా కంట్రాక్టరు హనీఫ్ పలుకుబడిగల ఒక పోలీస్ అధికారి తమ్ముడు కావడంవల్ల, ఈ పోలీస్ చెయ్యిగాల్చుకొని పరిస్థితులు యింతవరకు తీసుకొచ్చిందని యీ సందర్భములో పాఠకులు గమనించవలెను.

◆ ◆ ◆

మద్రాసు ప్రభుత్వం ఈ కాల్పుల విషయంలో జిల్లాకలెక్టరును ఒక నివేదిక సమర్పించమన్నదని, అది ప్రభుత్వానికి చేరిన వెంటనే, విచారించుటకు ఒక పెద్ద అధికారిని నియమించగలదని నమ్మకమైన వార్త.

◆ ◆ ◆

ఈ సందర్భంలో బయటప్రపంచానికి వార్తలందజేయడంలో మన నెల్లూరుకుపట్టిన దౌర్భాగ్యాన్నిగూర్చి ఒకమాట చెప్పవలసివుంది. పి. టి. ఐ; పి. టి. ఐ. రాయిటర్ వార్తాసంస్థలకు, ఆంధ్రపత్రికకు కొట్రా ఆదిశేషయ్య యిచ్చట విలేఖరి. ఆయన కల్పించుకొని ఏగాలివార్తలనో, లేక ఎవరో దారినపోయేవారుచెప్పే బాధ్యతారహిత వార్తలనో గుడ్డిగాపంపడం, అవి ప్రకటింపబడి ప్రజలలో ఆందోళన కలుగజేయడం, నెల్లూరు ప్రజలు దానిని గుడ్డిగా సహించి, అనుభవిస్తుండడం యింతకాలంగా జరుగుతున్నది. ఆయన పంపే అసందర్భపు, అసత్యపు వార్తలు ఒకటిరెండు మచ్చుకుచెబుతాము వినండి:

ఇదివరలో పాణకా వీరారెడ్డిగారు చనిపోతే, కళకళలాడే పాణకా గోవిందరెడ్డి చనిపోయాడని వార్తపంపి, ఆయన ఆప్తమిత్ర బృందానికంతా కంటతడి పెట్టించాడు.

గూడూరులో దొంగనోట్లకేసు జనవరి 23 తేది జరిగి, అన్ని పేపర్లలోవచ్చి అయిపోగా, 31 తేది నెల్లూరులో నూరురూపాయలనోట్లు మార్చుతుండగా పట్టుకున్నారని ట్రంకురోడ్డులో బయలుదేరిన గాలికబుర్లు ఆధారంగా చేసుకొని ఆ వార్త పూర్వాపరాలను విచారించకుండానే లక్షలకొలది విలువచేసే వందరూపాయల నోట్లు పట్టుబడ్డాయని, చాలామందిని అరెస్టుచేశారని, దొంగనోట్లు తయారీకి వుపయోగించే సాధన సామగ్రిగూడా పట్టుబడిందనేఅ సత్యవార్తను పంపాడు.

వెనక లక్కవరంలో శ్రీ పంచాజ్ఞుల వెంకటేశ్వరశర్మగారధ్యక్షతన ఒక సభ జరిగి, ఇతని స్వయంగా తీసుకొనిపోయినా, కడకు రామకృష్ణశర్మగారి అధ్యక్షతన జరిగిందని తప్పుడు రిపోర్టు పంపాడు.

ఇటీవల శ్రీ శిభాల పట్టాభిరామరెడ్డిగారు చనిపోయినప్పుడు, పట్టాభిరామరెడ్డి పి. ఆర్. రెడ్డిగారి మేనల్లుడు అని అసంబద్ధపు వార్త పంపాడు.

మొన్న ఆత్మకూరు సంఘటనలోగూడా, తాను అచ్చటికి స్వయంగాపోయి విచారించకుండా, నెల్లూరులో కూర్చొని, ఎవరో స్వలాభపరులుచాటలు విని జరిగింది ఒకటైతే, మరొకవిధంగా వార్త పంపుతాడు. అతను 8 తేది నెల్లూరు నుండి పి. టి. ఐ. కి పంపిన వార్త చూడండి. "గత సోమవారంనాడు ఇక్కడకు 40 మైళ్ల దూరంలో వున్న ఆత్మకూరు గ్రామంలో ఒకగుంపు రాళ్లు రువ్వడం వల్ల నేమి, పోలీస్ లాఠీచార్జి వల్లనేమి ఎనిమిది మంది గాయపడ్డారని, యిచ్చటికి వచ్చిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

"ఆ గ్రామంలోని తాటాకుపాకలో నాటకం ఆడు తుండగా కొన్ని రంగాలకు కొందరు అభ్యంతరం చెబుతూ, దానిచుట్టుముట్టి నిప్పు పెట్టడానికి ప్రయత్నించి రాళ్లు రువ్వారట లాఠీచార్జి చేయడంవల్ల ఫలితముతేః పోవడంతో పోలీసులు కాల్పులు చేయవలసి వచ్చిందని, ఎనిమిదిమంది గాయపడ్డారని అధికారులు వర్గాలు తెలియజేస్తున్నవి.

"జిల్లా మేజస్ట్రేటు, పోలీసు అధికారులు ఆ గ్రామం సందర్శించి వచ్చారు. పరిస్థితులు శాంతంగా వున్నదికూడా."

ఈవార్త ఏంత అన్యాయంగా, యదార్థానికి ఎంత వ్యతిరేకంగావుండేది మా పాఠకులే నిర్ణయించుకోగలరు. పోనీ ఎవరి మాటలవిన్నా వినిపంపితే, యదార్థం తెలిసినతర్వాతనైనా దానిని సరిదిద్దుతాడంటే అదీ చేయడు. మారివిలేఖరి ఆత్మకూరు పోయివచ్చి, ఆదిశేషయ్యకు అంతా వివరంగా చెప్పినా, సరిదిద్దలేదు. విశ్వాస్యతమైన అంతపెద్ద వార్తాసంస్థలకు యిలాటి అపనర్థులు విలేఖరులుగావుండడం, ఆసంస్థలకే తీరని కళంకం తెచ్చిపెడుతుంది. రెండవసారి అవార్తలను నమ్మేవారుండరు. ఇప్పటికైనా గమనించి సరైన విలేఖరిని నియమించాలని మాకోరిక. 'ఆంధ్రపత్రిక' వారుగూడా యిది గమనించడ మవసరం.

బిట్రగుంట అరెస్టులు - 144 సెక్షన్

కమ్యూనిస్టులు మార్చి 9 తేదినుండి ప్రారంభింపనుండిన రైల్వేసమ్మె బిట్రగుంటలో జరుగకుండాచేయుటకు ముందుజాగ్రత్తగా కావలిస్టేషని సబ్‌మేజస్ట్రేటు 6-3-50 నుండి ఒక నెల రోజులవరకు బిట్రగుంట రైల్వే ఫ్యాక్టరీలోని కూలీలుగాని, వారి అనుచరులుగాని ప్రజాశాంతికి భంగకరంగా, సమ్మెలు, ఏవిధమైన సభలుగాని జరుగకూడదని 144 సెక్షన్ అమలు పరుస్తూ నిషేధించారు.

ఈసందర్భములో బిట్రగుంట ఫ్యాక్టరీలోని 16 మందిని ఆసల్ యిన్‌స్పెక్టర్ అరెస్టుచేసి, కావలికి పంపగా, సబ్ మేజస్ట్రేటువారికి 15 రోజులు రిమాండు యిచ్చారు. అరెస్టయినవారివద్ద కొన్ని కమ్యూనిస్టు కరపత్రములుగూడా దొరికినవని తెలుస్తున్నది.

డాక్టరు సుశాంతో కేసు

డాక్టరు సుశాంతోకేసు 6 తేది విచారణజరిగి, చెరి 10 వేలకు అతనిబంధువులిద్దరివద్ద, 5 వేలకుఅతనివద్ద పూచీతీసుకొని అతనిని విడుదల చేశారు. తిరిగి విచారణకు 21.3.50 కి వాయిదావేసిరి.

కదాపటివార్త

దొంగనోట్ల కేసు

16 తేది 9 మందిపై ఫైనల్ చార్జిషీటు పెట్టబడింది.

[మా మద్రాసు విలేఖరి]

దొంగనోట్లు కేసుసందర్భంలో 9మందిపై 16 తేది, మద్రాసు ఎగ్మూరు 5 వ ప్రెసిడెన్సి మేజస్ట్రేటు కోర్టులో ఫైనల్ గా చార్జిషీటు పెట్టబడి, కేసు ఏప్రెల్ 5 తేదికి వాయిదా వేయబడింది. సాక్ష్యుల క్రింద ఎవ్వరినీచేర్చలేదు. ముద్దాయిలక్రింద చేర్చబడిన తొమ్మిదిమంది.

1. వి. వటరాజయ్యర్ — మద్రాసు
2. యస్. శివశంకర జావియర్ తిరువనంతపురం
3. కాకాణి రమణారెడ్డి — గూడూరు
4. వెల్లకూరు వెంకటకృష్ణారెడ్డి - గూడూరు
5. ఆర్. మణిరావు — మధుర
6. వి. రామస్వామి మొదలియార్ - ఈరోడ్
7. ఏ. గోపాలస్వామి మొదలియార్ - సేలం
8. భాస్కరశర్మ — మధుర
9. శివరామ మొదలియార్ — సేలం



రాగిణివారి తిరుగుబాటులో ఒక వినోదకర దృశ్యం.

కావలి కాలేజి

స్థాపన విషయమై కావలిలో సభ

16 తేది తిక్కవరపు రామిరెడ్డి గారధ్యక్షతన, కావలిలో, కోవూరు కావలి తాలూకా ప్రముఖులు సుమారు 400 మంది సమావేశమైరి. బెజవాడ రామచంద్రారెడ్డి, శరాల దశరథరామరెడ్డి, దొడ్ల వెంకట్రామరెడ్డి, ప్రభృతులు కాలేజి అవసరాన్నిగూర్చి, దానికి సంబంధించిన కార్య కలాపములగూర్చి ముచ్చటించిరి. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు మాట్లాడుతూ కాలేజికి 40 లక్షలు కావలసివుంటుందని, అందరు కృషిచేస్తే యిది వసూలు కాగలదని, విరాళాలు చెయ్యడం సులభమేగాని, యిర్తేటప్పటం కష్టమౌతుందని, చేసినవారందరూ సిద్ధంగా యివ్వవలసిందిగా కోరిరి.

ఇతర అవసర కార్యాలవల్ల తాను రాలేనని తెలియజేస్తూ, కాలేజి అవసరం, దానికి జరుగవలసిన కృషినిగూర్చి శ్రీ గోపాలరెడ్డిగారు పంపిన సందేశాన్ని, శ్రీ పనుమర్తి సత్యనారాయణగారు చదివిరి.

కాలేజి స్థాపించవలసిందిగానూ తాత్కాలికంగా కాలేజీ కమిటీకి శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారిని అధ్యక్షులుగా, దొడ్ల వెంకట్రామరెడ్డిగారిని కోశాధికారిగా, పువ్వులపల్లి హరిశ్చంద్రారెడ్డి, పనుమర్తి సత్యనారాయణ, యం. వెంకటస్వామినాయుడు గార్లను కార్యదర్శులుగా, మరి 16 మందిని సభ్యులుగా ఎన్నుకుంటూ, కమిటీని రిజిష్టర్ చేయాలని, కాలేజి స్థాపన విషయంలో జరుగవలసిన ప్రాథమిక కార్యకలాపములన్ని సాగించుటకు కమిటీకి అధికారమిస్తూ తీర్మానించారు.

ఇప్పటి వరకు రూ 82,035 లు, మూడు ఎకరాలు విరాళాలు వేయబడినవి.

ఇప్పటినుండి ప్రయత్నం జరిగితే 1951 జూన్‌లో కాలేజి ప్రారంభించవచ్చునని తెలుస్తున్నది.

— మా. వి.

నెల్లూరు అ. స్మాలు. జడ్జి కోర్టులో

స్మాలుకాజు నెం. 900 of 1949.

కోట సుబ్బరాయుడు అండు సన్సు కిరాణా [illegible] by its managing member కోట సుబ్బరాయుడు శెట్టి — వాది.

N.T.K వెంకటేశయ్యర్ సాకిన్ నెల్లూరు ట్రంకురోడ్డు ... — ప్రతివాది.

ఈ కేసులో వాది వల్ల దేరిగం బాకీ రు 130/-లు రాబట్టు కొనుట కొరకు దావా చేసి నందుకు ఈ దావా ప్రతివాదికి నోటీసు నిమిత్తము తే 4—4—50 కి వాయిదా వేసివుంది అనాటికి ప్రతివాది ఆక్షేపణలున్న పైకోర్టులో హాజరై తెలియచేసుకోవలెను.

— అష్టకాల రామనాథం — వాదివకీలు.

మాడల్ లాడ్జి - మద్రాసు

బ్రాహ్మణ భోజనం - గదులు - వేడినీళ్ల - అన్ని సదుపాయాలేగాకు - ప్రత్యేక అదరాభిమానాలతో ఆహ్వానిస్తున్నాం. ఒకసారి దయచేయండి.

విధేయుడు,
తన్నీరు నరసింహంచెట్టి,
185. గోవిందప్పనాయక్‌వీధి - మద్రాసు.

'ద్రోహి'ని చూడండి

17—3—50 నుండి

కోవూరు ఎస్. ఆర్. ఏ. టాకీస్‌లో